# సమానత - సుస్థిర అభివృద్ధి

పాఠం 12

## కీలక భావనలు

- పర్యావరణం: నేల, నీరు, గాలి మొదలకు అంశాలను కలిపి పర్యావరణం అందురు.
- పర్యావరణ వనరుల సరఫరా విధి: వనరులను అందించటంలో పర్యావరణ సామర్థ్యాన్ని "పర్యావరణ వనరుల సరఫరా విధి" అందురు.
- పర్యావరణ శుద్ధి చేసే విధి: కాలుష్యాన్ని పర్యావరణం గ్రహించి ప్రమాదరహితంగా మార్చే శక్తిని "పర్యావరణం శుద్ధి చేసే విధి" అందురు.
- రాచెల్ కార్సన్ అన్న మహిళా 1962 లో "సైలెంట్ స్ప్రింగ్" అనే పుస్తకంలో మనుషులు, పక్షులుపై డిడిటి ప్రభావాన్ని వివరించారు.
- నర్మద బచావో ఆందోళన్: నర్మద నదిపై సర్దార్ సరోవర్ ఆనకట్ట నిర్మాణానికి వ్యతిరేకంగా మేధా పాట్కర్ నాయకత్వంలో ఈ ఉద్యమం జరిగింది.
- చిప్కో ఉద్యమం: ఉత్తరాఖండ్ లో చెట్ల సంరక్షణ కొరకు ఈ ఉద్యమం జరిగింది.
- సుస్థిర అభివృద్ధి: భవిష్యత్ తరాల వారి అవకాశాలను దెబ్బ తీయకుండా వనరులను మిగుల్చుతూ సాధించిన అభివృద్ధినే సుస్థిర అభివృద్ధి అందురు.
- ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ: తెలంగాణలోని మెదక్ జిల్లా జహీరాబాద్ మండలంలోని గ్రామస్తులు చిరు ధాన్యాలను ఉత్పత్తి చేసి సమీప గ్రామాలకు కూడా సరఫరా చేయడాన్ని "ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ" గా పిలవటం జరుగుతుంది

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. జల సింధి గ్రామ ప్రజలు తమ ఊరి నుంచి తరలి వెళ్లడాన్ని ఎందుకు తిరస్కరించారు?**

www.digitalsocialteacher.in

i. జలసింధి గ్రామ ప్రజలు వారి భూములను నర్మదా నది తీరాన ఎన్నో తరాల నుంచి సేద్యం చేస్తూ జీవిస్తున్నారు. వారి శ్రమతో అనేక రకాల ఆహార ధాన్యాలు వారు పండిస్తారు. వారికి డబ్బుతో పని లేదు. వారు వాగులకు కాలువలు చేసి వారి పంటలకు నీళ్లు పెట్టుకుంటారు.

ii. వారికి వ్యవసాయంతో పాటు పశు సంపద ఎంతో ముఖ్యమైనది. వారి పశువులను మేపుటకు కావలసినంత మేత, నీళ్లు సంవృద్ధిగా అక్కడ దొరుకుతున్నాయి.

iii.వారికి అనారోగ్యం కలిగితే, స్థానికంగా అడవిలో దొరుకు ఔషధాలను వైద్యులు తెచ్చినయం చేస్తారు. వారు నర్మదా నది తల్లి చల్లని కడుపులో సంతృప్తికరమైన జీవితాలు గడుపుతున్నారు.

iv. అందువల్ల ఆ గ్రామ ప్రజలు వారి ఊరు వదిలి వెళ్లడాన్ని తిరస్కరించారు.

**౨. ఖనిజాలు, ఇతర సహజ వనరులను వేగంగా సంగ్రహించడం వల్ల భవిష్యత్తు అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయి. మీరు ఏకీభవిస్తారా?**

**i. ఖనిజాలు, ఇతర సహజ వనరులను వేగంగా సంగ్రహించడం వల్ల భవిష్యత్తు అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయి అనే వాక్యంతో నేను ఏకీభవిస్తాను.**

ii. ప్రస్తుత అవసరాల కోసం ఖనిజాలను అధిక మొత్తంలో వేగంగా వినియోగించుకోవడంవల్ల భవిష్యత్తు అవసరాలకు అవి మిగలవు.

iii.ఆధునిక పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి వల్ల సహజ వనరులు,ఖనిజాలు అధికంగా వెలికి తీసి వినియోగించడం వల్ల వాటి నిల్వలు తగ్గుతున్నాయి.

**3. ''స్థానిక జనజీవనానికి, జీవనోపాధులు, పరిసరాలతో సహజీవనం చేసే జీవన విధానానికి పర్యావరణం చాలా ముఖ్యమైనది''వివరించండి.**

i. గ్రామీణ ప్రాంతంలో ఉండే చాలా మంది ప్రజల జీవితాలకు, పర్యావరణానికి మధ్య బలమైనసంబంధం ఉంది.

ii. పర్యావరణం అందుబాటులో ఉన్నప్పుడు దాని నుంచి వాళ్లు అనేక అవసరాలు తీర్చుకుంటారు. అదే లేకపోతే, వాటికి డబ్బులు చెల్లించాల్సి వస్తుంది.

iii. నిర్వాసితులకు స్థానిక పర్యావరణం లేకపోతే వాళ్ల జీవితాలు శూన్యమైపోతాయి. స్వయం సంవృద్ధి దశ నుంచి ఒక్కసారిగా కొరతలోకి విసిరేసినట్లు ఉంటుంది. వాళ్లు 'పేదరికం'లోకి వెళ్లిపోతారు.

iv. నిర్వాసితులు వారి పర్యావరణం కలుషితమైనా, విధ్వంసమైనా ఎక్కువగా నష్టపోతారు.

v. పర్యావరణం, సుస్థిరత అంశాలు సమానత అన్న అంశంతో బలంగా ముడిపడి ఉన్నాయి.

vi. ప్రజలతో పాటు సాంప్రదాయ జ్ఞానం మాయమైపోతుంది. సుసంపన్నమైన పర్యావరణ జీవవైవిధ్యత అంతరించిపోతుంది.

**4. ‘‘ఇది మా పూర్వీకుల భూమి. దీనిపై మాకు హక్కు ఉంది. దీనిని కోల్పోతే మా చేతికి పారలు, గడ్డపారలు వస్తాయి తప్ప ఇంకేమి మిగలదు’’.....అన్న బావా మహాలియా మాటలు వివరించండి.**

i. జలసింధి గ్రామ ప్రజలు నర్మదా నది తీరానతరతరాలగా సేద్యం చేస్తూ ప్రకృతితో మమేకమై జీవితాలను కొనసాగిస్తున్నారు. వారు అడవిని నమ్ముకొని జీవితాలు గడుపుతున్నారు.

ii. అటువంటి భూమిని కోల్పొతే సర్వం కోల్పొయినట్లే అన్న విషయం బావా మహాలియా మాటలలో తెలుస్తుంది.

**5. వాతావరణ మార్పు ప్రభావం అన్ని దేశాలపై ఉంటుందని ఎందుకనుకుంటున్నారు?**

**i. వాతావరణం అనగా భూమి చుట్టూ ఆవరించియున్న వాయువుల పొర. దీనికి వ్యాకోచించే గుణం వుంది.**

**ii. కావున వాతావరణ మార్పు ప్రభావం భూమి మొత్తం అన్ని దేశాలపైన వుంటుంది.**

**6. భూమి సగటు ఉష్ణోగ్రతలను ప్రజలందరికీ సహజ వనరుగా పరిగణించాలా?**

i. భూమి సగటు ఉష్ణోగ్రత13 డిగ్రీల సెంటిగ్రేడ్.

ii. దీని వల్ల భూమిపై మానవ జీవనం గడపడం సాధ్యమవుతుంది.

iii. కావున భూమి సగటు ఉష్ణోగ్రతలను ప్రజలందరికీ సహజ వనరుగా పరిగణించాలి.

**1. తెలంగాణలోని జహీరాబాద్ మండలంలోని ‘ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ’ నుంచి ఏ గుణపాఠాలు నేర్చుకోవచ్చు?**

i. సంప్రదాయ పంటల నమూనా’పై సేద్యం కొనసాగించడం వల్ల వర్షాధారంగా భూములను సాగుచేయవచ్చు.

ii. చిరుధాన్యాల వల్ల ఎక్కువ పోషకాలు పొందవచ్చు.

iii. ఆహారంలో స్వయం సమృద్ధికి చిరుధాన్యాల సాగు మేలైనది.

iv. ఆహార కొరత తగ్గించి ఆహార భద్రత పెంపొందించును.

v. జహీరాబాద్ రైతులు తమ పూర్వీకుల సంప్రదాయక ఆహార ధాన్యాల విలువను గ్రహించి పంటలు పండిస్తున్నారు.

౨. ''చివరిగా వ్యర్థ పదార్థాలు, కాలుష్యం తక్కువగా ఉండేలా మన జీవన సరళిని మార్చుకోవడం పైనా పర్యావరణ సమస్యల పరిష్కారం ఆధారపడి ఉంది''.

**మన జీవన శైలి పర్యావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది? మీ నేపథ్యం నుంచి కొన్ని ఉదాహరణలు తీసుకొని దీన్ని వివరించండి.**

i. మానవ జీవన శైలిలోని మార్పులు పర్యావరణాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. మనం పీల్చుకునే గాలి పరిశ్రమల నుంచి విడుదలవుతున్న కాలుష్యాల వల్ల కలుషితమవుతుంది.

ii. పారిశ్రామికీకరణ వల్ల అనేక కాలుష్యాలు భూమిలోకి విడుదల చేయడంతో నేల, నీరు కలుషితం అవుతున్నాయి.

iii. సారవంతమైన నేలలు రసాయినిక కాలుష్యాల కారణంగా ప్రమాదకరమైన ప్రాంతాలుగా మారిపోతున్నాయి.

iv. విద్యుత్ శక్తి ఉత్పత్తి ప్రక్రియలో విడుదలవుతున్న కార్బన్-డై-ఆక్సైడ్ వాయువుల వల్లగాలి కాలుష్యం పెరిగి 'గ్లోబల్ వార్మింగ్'కు దారితీస్తూ, ఆమ్ల వర్షాలకు కారణమవుతోంది.

**3. ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో చెత్త, కాలుష్య విడుదల సమస్యలను అధిగమిస్తున్న వివిధ పద్ధతులను పేర్కొనండి.**

i. 3R ( Recycle, Reuse, Reduce) అను పద్ధతిని ప్రస్తుత ప్రపంచంలో ఎక్కువ ప్రాంతాలలో అనుసరిస్తూ చెత్త, కాలుష్య విడుదల సమస్యలను అధిగమిస్తున్నాయి.

Prepared by:
**Rambabu Sunkari**
SA(SS)
ZPHS, Garudabilli
Vizianagaram Dt